# ప్రజాస్వామ్యానికి..

## చీకటి రోజు

జగన్‌రెడ్డి పతనానికి
నేటి నుంచే నాంది

- ప్రాథమిక ఆధారాలే లేని తప్పుల తడక సిఐడి రిపోర్టుతోనే చంద్రన్నకు రిమాండ్
- సైకో కళ్ళల్లో ఆనందం కోసం ప్రైవేటు సైన్యంగా మారిన ఏపీ సీఐడీ

4

- రూ.40 వేల కోట్ల ఇసుక కుంభకోణం బట్టబయలైందన్న అక్కసుతోనే జగన్‌రెడ్డి కుట్ర
- రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తిన ఆగ్రహజ్వాలలు




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది, ఈ పరిస్థితుల్లో ముందుగా రాజకీయ పార్టీలు తమ మనుగడను కాపాడుకోవాలి, ఆతర్వాత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు విపక్షాలు ఐక్యతతో ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది.

\- చంద్రబాబునాయుడు

సోమవారం 11 సెప్టెంబర్ 2023 | FIRST TELUGU MULTIMEDIA E-PAPER





జగన్‌రెడ్డి దమనకాండ, అక్రమ కేసులకు నిరసనగా..

## నేడు ప్రజాబంద్

2

## టిడిపి బంద్‌కు జనసేన మద్దతు

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



ప్రతిపక్ష నాయకుడు, తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు గారి అరెస్టుకు నిర సనగా తెలుగుదేశం పార్టీ సోమ వారం తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు జనసేన పార్టీ సంఘీభావం ప్రకటి స్తోంది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా జరిగిన ఈ అరెస్టును జనసేన పార్టీ ఇప్పటికే ఖండించింది. రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాకంటక చర్యలకు పాలక పక్షం ఒడిగడు తోంది. ప్రజా పక్షం వహిస్తూ మాట్లాడే ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష సాధింపుతో కేసులు,అరెస్టులతో వేధింపులకు పాల్పడుతోంది వైసీపీ ప్రభుత్వం. ఈ అప్రజాస్వామిక చర్యలను జనసేన ఎప్పు డూ నిరసిస్తుంది. నేడు జరగబోయే బంద్‌లో జనసేన శ్రేణులు శాంతియుతంగా పాల్గొనవలసిందిగా కోరుతున్నాను.

**లోకేష్‌కు పవన్ కళ్యాణ్ ఫోన్**

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఏసిబి కోర్టు రిమాం డ్ విధించిన నేపథ్యంలో యువనేత నారా లోకేశ్‌కి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఫోన్ చేశారు. ఈ సమయంలో ధైర్యంగా ఉండాలని, నియంతపాలనపై అందరం కలసికట్టుగా పోరాడదా మని అన్నారు.

## కక్షసాధింపు కోసమే చంద్రబాబుపై తప్పుడుకేసు

**మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ**



జగన్మోహన్ రెడ్డి సైకోయిజం గురించి మేం మొదటినుంచి చెబు తూనే ఉన్నాం. ప్రతిపక్షాలపై రాజ కీయ కక్ష ఓడిపోతామన్న భయం వెంటాడుతుండటంతో ప్రతిపక్షాల పై రాజకీయ కక్ష తీర్చుకునేందుకు జగన్ తన అధికారాన్ని దుర్వినియో గం చేస్తున్నారు. గత నాలుగేళ్ల వైసిపి పాలనలో అక్రమకేసుల్లో ఈ రాష్ట్రం గిన్నెస్ బుక్ లోకి ఎక్కుతుంది. 32అవినీతి కేసుల్లో ఎ1గా ఉన్న జగన్ 16నెలలు జైలుకెళ్లి బెయిల్ పై తిరుగుతున్న జగన్, ప్రతిపక్ష నేతలను ప్రతిపక్షనేతలను జైలుకు పంపాలన్న కోరికను తప్పుడు కేసులతో సక్సెస్ ఫుల్ గా నెరవేర్చుకున్నాడు. ఈ అరాచకపర్వానికి పోలీసు వ్యవస్థ సహకరించడం దురదృష్టకరం. చంద్రబాబునాయుడుపై బనాయించిన కేసు కక్షపూరితమనే విషయం రాష్ట్రప్రజలందరికీ అర్థమైంది. త్వరలోనే ఆయన మచ్చలేని చంద్రుడిలా క్లీన్ చిట్ తో తిరిగివచ్చి రాష్ట్రప్రజానీకానికి అండగా నిలుస్తారు.

## ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకే అక్రమ అరెస్టు

**టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి**



ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబు నాయుడును నేరుగా ఎదుర్కోలేకే తప్పుడు ఆరోపణలతో ఆయనను అక్రమంగా అరెస్టుచేశారు.గత కొద్ది రోజులుగా 40వేల కోట్ల ఇసుక కుంభకోణంపైన, నాలుగేళ్ల కాలం లో ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏ రకం గా జగన్ ధ్వంసం చేశాడో ప్రజలను చైతన్యవంతం చేయడంలో, విద్యుత్‌ఛార్జీల భారంపైన, భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో రాష్ట్రం లో ప్రతి గడపకు వెళ్లి, వారి జీవితాలకు భరోసా ఇస్తున్న చంద్ర బాబుగారిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకే అక్రమంగా నిర్బంధించా రు. ఇటువంటి అక్రమ అరెస్టులకు చంద్రబాబు గారు భయపడ రు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది తెలుగువారి మనోభీష్టం మేరకు అతిత్వరలోనే తిరిగిరెట్టించిన ఉత్సాహంతో ప్రజాక్షేత్రం లోకి అడుగుపెట్టి సైకోపాలనను ప్రజలకు విముక్తి కల్పిస్తారు.

## చంద్రబాబుపట్ల పోలీసుల వైఖరి దుర్మార్గం

**ఎంఆర్ పిఎస్ అధినేత కృష్ణమాదిగ**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనా యించి అరెస్టు చేయడాన్ని ఎంఆర్ పిఎస్ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ తీవ్రంగా ఖండించారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధా నం సరికాదు, 74 ఏళ్ల వయసుగల మాజీ సీఎంతో విషయంలో పాల కులు చెప్పినట్లే పోలీసులు వ్యవహరించారు. చంద్రబాబు వయ సు, హోదాకు ఏమాత్రం గౌరవం ఇవ్వలేదు. ఇలాంటి సంద ర్భంలో గవర్నర్ అనుమతి తీసుకోవాలన్న నిబంధన పాటించ లేదు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? అంతి మంగా న్యాయస్థానంలో తేలుతుంది. ఓహత్యకేసులో నిందితుడు అవి నాష్ రెడ్డి అరెస్టు కాకుండా అదే పోలీసుల మద్దతుగా నిలిచారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కేవలం ఆరోపణలు మాత్రమే ఎదుర్కొంటున్న చంద్రబాబును 37వ నిందితుడిగా చేర్చి, ఆగమేఘాలపై అరెస్ట్ చేశారు.

### తెలుగుజాతి కోసం శ్రమించిన నేతకు

# సంకెళ్లే బహుమానమా?

**బరువెక్కిన హృదయంతో రాష్ట్రప్రజలకు లోకేష్ లేఖ**

మంగళగిరి: అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులతో జైలుకు పంపడంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రప్రజలకు ఒక లేఖరాశారు. కన్నీళ్లతో, బరువెక్కిన హృదయంతో ఈ లేఖరాస్తున్నానని అన్నారు. తెలుగువారి అభ్యున్నతి కోసం మా నాన్న ఎంతో శ్రమించారు, కోట్లాదిమంది నిరుపేదల జీవితాల్లో మార్పు రావాలని నిత్యం తపించేవారు. చంద్రబాబుకు విశ్రాంతి తీసుకోవడం తెలియదు. నాన్న నుంచి ప్రేరణ పొందిన నేను ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నాను. ఆయననుంచి ప్రేరణ పొందిన నేను అమెరికాలో సౌకర్యవంతమైన ఉద్యోగాన్ని వదిలి భారతదేశానికి తిరిగి వచ్చాను. ఇది చాలా కఠినమైన నిర్ణయం, నాకు మన దేశం, వ్యవస్థలు, ప్రజాస్వామ్య మూల సూత్రాలు, వీటన్నింటినీ మించి రాజ్యాంగంపై నమ్మకం ఉంది. రాజకీయ పగలు, కక్షలకు హద్దులు లేవా? ఈ రోజు, మా నాన్న చేయని నేరానికి అన్యాయంగా రిమాండ్‌కు వెళ్లడం చూస్తుంటే, నాలో ఆవేశం ఉప్పొంగుతోంది, నా రక్తం ఉడికిపోతుంది. దేశం కోసం, రాష్ట్రం కోసం,



చంద్రబాబు వెంట రాజమండ్రికి బయలుదేరిన యువనేత నారా లోకేష్

తెలుగు ప్రజల కోసం శ్రమించిన నాయకుడు ఇంత అన్యాయాన్ని ఎందుకు భరించాలి? ఆయన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పగ, విధ్వంసక రాజకీయాలకు చోటివ్వలేదు. భావితరాల అభివృద్ధి, సంక్షేమం, అవకాశాల కోసం పనిచేసినందుకా? మా నాన్న పోరాట యోధుడు, నేనూ అలాగే. ఆంధ్ర ప్రదేశ్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల కోసం ఉక్కుసంకల్పంతో మేము చేసే యుద్ధంలో ప్రజలంతా కలిసి రావాల్సిందిగా కోరుతున్నాను.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా బంద్

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు



40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ప్రజా స్వామ్య రక్షణ కోసం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజా స్వామ్యవాదులందరూ స్వచ్ఛం దంగా పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

**ప్రజాస్వామ్యాన్ని కాపాడండి**

నీతి నిజాయితీకి మారుపేరుగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసిన నారా చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

సైకోప్రభుత్వం చంద్రబాబుపై కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్న విషయం యావత్ దేశ ప్రజానీకాన్ని ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. ఒక ప్రజా నాయకుడిని నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి ప్రజాస్వామ్యం పైన ప్రజాస్వామ్యవాదుల పైన దాడి చేస్తున్నారని, దీనిని నిరసించేందుకే సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్త బందుకు పిలుపునిస్తున్నామన్నారు.

ఈ బందుకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛంద సంఘాలు మీ ప్రాంతాల్లో శాంతి యుతంగా ప్రజాస్వామ్యం బద్ధంగా బందు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అచ్చెన్నాయుడు కోరారు.

## శునకానందం కోసమే బాబుపై తప్పుడు కేసులు

**- మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు**



ఏ సంబంధంలేని కేసులో చంద్రబాబుని పోలీసులు అరెస్టు చేయడం దారుణం. కనీసం ఆయన వయస్సుకు కూడా విలువ ఇవ్వకుండా అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించి, రిమాండ్‌కు పంపారు. లక్షకోట్ల అవినీతికి పాల్పడి 32 సిబిఐ, ఈడి కేసుల్లో 16నెలలు చిప్పకూడు తిన్న జగన్... తనకు అంటిన మకిలీని ప్రతి పక్షనేతకు అందించాలని ప్లాన్ ప్రకారం కుట్రపన్ని విజయం సాధించాడు. ప్రతిపక్షనేత రెండు,మూడు రోజులు జైల్లో ఉంచి శునకానందాన్ని శునాకానందాన్ని పొందేందుకు వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పుడు కేసుల్లో ఇరికించారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రజానాయకుడ విషయంలో ఐఎఎస్, ఐపిఎస్‌లు ప్రవర్తించిన తీరు బాధాకరం. కేవలం కక్షసాధింపు కోసమే చంద్ర బాబు పెళ్లి రోజున ఆయనను జైలుకుపంపి రాక్షసానందం పొందారు. 52నెలల సైకోపాలన లో ధ్వంసమైన రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించడం చంద్రబాబుతోనే సాధ్యం. మరి కొద్ది రోజుల్లోనే ఆయన బయటకి వస్తారు. ప్రజానేతను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉంది. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిందిగా అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు.



## యావత్ తెలుగుజాతికి చీకటిరోజు

**తెలంగాణా టిడిపి ఉపాధ్యక్షురాలు సుహాసిని**

యావత్ తెలుగుజాతికి నేడు చీకటిరోజు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడి అరెస్ట్ అక్రమం.. అన్యాయం. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో తెలుగురాష్ట్రాల ప్రజల కోసం 400ఏళ్లకు సరిపడా అభివృద్ధి చేశారు. ప్రపంచవ్యాప్తంగా పేరున్న జాతీయస్థాయి నాయ కుడిని ఎంతదారుణంగా, అక్రమంగా అరెస్ట్ చేశారో ప్రజలు కూడా చూశారు. తప్పుడు మార్గంలో నడు స్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా సరైన సమాధానం చెప్పి తీరతారు. టీడీపీ కార్యకర్తలు, నేతలు సంయమనంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికుట్రలు, కుతంత్రాలు పన్నినా అంతిమ విజయం న్యాయానిదే, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుంది.

## అధికారమదంతో ఎంత విర్రవీగినా

# అంతిమ విజయం ధర్మానిదే!

- పాలకుడు అవినీతిపరుడైతే నీతిమంతులు జైలు పాలవుతారు
- సిబిఐ, ఈడి, కోడికత్తి కేసుల్లో జగన్ రెడ్డి రొమ్మువిరిచి నిలబడలేదేం?
- విరుచుకుపడిన మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ?



మంగళగిరి: ముఖ్యమంత్రి జగన్ కేసుల విచారణకు హాజరుకాకుండా ఎందుకు తప్పించుకు తిరుతున్నాడు, సిబిఐ, ఈడి, కోడికత్తి కేసుల్లో జగన్ రెడ్డి ఎందుకు రొమ్ము విరుచుకొని నిలబడలేదని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఎసిబి కోర్టు రిమాండ్ విధించిన అనంతరం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, పాలకులు ఎంతగా విర్రవీగినా అంతిమ విజయం ధర్మానిదే. చంద్రబాబుపై జరుగుతున్న కుట్రల్ని తిప్పికొడుతూ, లోకేశ్ నేత్రత్వంలో న్యాయపోరాటం చేసి, మా నాయకుడ్ని ప్రజాక్షేత్రంలో గెలిపిస్తాం. తెలుగుజాతి ఔన్నత్యం, తెలుగువారి కీర్తి ప్రతిష్టలకోసం పనిచేసే చంద్రబాబునాయుడే ఎప్పటికైనా విజయం సాధిస్తారని అన్నారు. నరేంద్రకుమార్ విలేకరుల సమావేశం వివరాలు ఆయన మాటల్లోనే...

### ప్రజాస్వామ్యానికి చీకటిరోజు

నేడు ప్రజాస్వామ్యానికి చీకటిరోజు, కుట్రలు, కుతంత్రాలతో ధర్మాన్ని ఓడించి నేటి ముఖ్యమంత్రి చంకలు గుద్దుకుంటున్నారు. అభూత కల్పనలు, అసత్యాలతో ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేసి పాలకులు తాము అనుకున్న రాజకీయ కక్షను సాధించారు. మేము సమర్ధవంతంగానే న్యాయ స్థానంలో వాదనలు వినిపించినా, సాంకేతిక అంశాలతో మా వాదనను తిరస్కించినట్టు భావిస్తున్నాం. చంద్ర బాబు రిమాండ్ పై ఉన్నత న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం. అంతిమ విజయం ధర్మానిదే.

### లోకేష్ నేతృత్వంలో పోరాడతాం!

45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు. రూ.43 వేలకోట్లు దోచేసి 16 నెలలు జైల్లో ఉండివచ్చిన జగన్ రెడ్డి 14 ఏళ్లు సిఎంగా పనిచేసిన ప్రజానేతను జైలుకు పంపడం తెలుగుజాతికి, రాష్ట్రానికే అవమానం. చంద్రబాబుపై జరుగుతున్న కుట్రలపై ప్రజా స్వామ్యవాదులంతా ఆలోచించాలి. అవినీతి పరులు రాజ్యమేలుతుంటే ప్రజలకోసం పనిచేసే చంద్రబాబు లాంటి నాయకులు జైలుకు వెళ్లాల్సి రావడం, వైసీపీ ప్రభుత్వ రాజకీయ కుట్రకు బలికావడం దురదృష్టకరం. తెలుగురాష్ట్రాలతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ చంద్రబాబు అరెస్టు బాధ కలిగించింది. తెలుగుజాతి ఔన్నత్యంకోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి ఆయన. తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలని పనిచేసిన, చేస్తున్న చంద్రబాబునాయుడు ఖచ్చితంగా విజయం సాధిస్తారు. ఆయన నాయకత్వంలోనే భవిష్యత్‌లో రాష్ట్రం ముందు కెళ్తుందని చెప్పడానికి గర్వపడుతున్నాం. యువ నాయకుడు నారా లోకేశ్ నేతృత్వంలో న్యాయపోరాటం చేసి, ధర్మాన్ని గెలిపిద్దాం. అంతవరకు టీడీపీ కార్యకర్తలు మనోధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

### సజ్జల వ్యాఖ్యలు హాస్యాస్పదం

వైసీపీ ప్రభుత్వ వసూల్ రాజా, సకలశాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు రిమాండ్ పై చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం. కేసుల్ని ఎదుర్కొనే క్రమంలో జగన్ రెడ్డి రొమ్ము విరిచి నిలబడ్డాడని సజ్జల చెప్పడం సిగ్గుచేటు. కోడికత్తి కేసువిచారణలో జగన్ రెడ్డి ఎందుకు రొమ్ము విరిచి నిలబడలేదో సజ్జల చెప్పాలి. చాలా స్పష్టంగా ఎన్.ఐ.ఏ కోడికత్తి కేసులో ఎలాంటి కుట్రలేదని చెప్పింది. కేవలం అధికారంకోసమే జగన్‌రెడ్డి ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా ఆడి రాజకీయ లబ్ది పొందాడని స్పష్టంగా తేలి పోయింది.

చేయని నేరానికి అమాయకుడైన దళితబిడ్డ జైల్లో మగ్గిపోతుంటే, జగన్ రెడ్డి మాత్రం హాయిగా బయట తిరుగుతున్నాడు. తనపై ఉన్న ఈడీ, సీబీఐ కేసుల విచారణకు హాజరుకాకుండా, రకరకాల కారణాలతో పిటిషన్లు వేస్తూ జగన్‌రెడ్డి ఎందుకు తప్పించుకుంటున్నాడో, ఎందుకు రొమ్ము విరిచి నిలబడలేదో సజ్జల చెప్పాలి.

సొంత బాబాయ్ హత్యకేసు విచారణను జగన్‌రెడ్డి ఎందుకు రొమ్ము విరిచి ఎదుర్కోవడంలేదు. అధికారంలో ఉండి కూడా బాబాయిని హత్యచేసిన వారిని ఎందుకు శిక్షించలేకపోయారో సజ్జల చెప్పాలి.

### పోలీసులపై మంత్రుల దూషణ గుర్తులేరా?

తనపై ఉన్న సీబీఐ, ఈడీ కేసుల్లో వాదించే లాయర్లకు ప్రజలసొమ్ము, ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్న జగన్ నీతిమంతుడైనట్టు సజ్జల చెప్పడం సిగ్గుమాలిన తనమే. జవాబుదారీ తనం గురించి సజ్జల, జగన్‌రెడ్డి మాట్లాడితే జనం దేనితోనవ్వుతారో కూడా తెలియదు. పోలీసుల్ని ఎంత చులకనగా చూస్తున్నారో, వారిని వైసీపీ నేతలు, మంత్రులు ఎంత దారుణంగా దూషించారో సజ్జల మర్చిపోయినట్టుగా ఉన్నాడు. మంత్రులు సీదిరి అప్పలరాజు, రోజా, ఎలా వారిని బూతులు తిట్టారో ప్రజలు చూశారు.

పోలీసులందరినీ టీడీపీ తప్పుపట్టడం లేదు.. కేవలం వైసీపీ నేతలు, జగన్ ప్రభుత్వం కిరాయి జీతగాళ్లుగా భావించే పోలీసులపై మాత్రమే మా పోరాటం. ఈ ప్రభుత్వం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరుపై, పాలకుల దుర్మార్గాలపై టీడీపీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. న్యాయస్థానాలను మేనేజ్ చేయడంలో జగన్‌రెడ్డే దిట్ట. ఆయన కేసుల విచారణలో ఎలా కోర్టుల్ని మేనేజ్ చేసి, తనకు అనుకూలంగా తీర్పులు తెచ్చుకున్నాడో గతంలో అంద రూ చూశారు. ప్రభుత్వ కుట్ర, పాలకుల దుర్మార్గానికి చంద్రబాబునాయుడు లాంటి నాయకుడు బలికావడం బాధాకరం. యువనాయకుడు లోకేశ్ నేత్రత్వంలో టిడిపి కేడర్ యావత్తు రెట్టించిన ధైర్యంతో పోరాడా ల్సిన సమయం ఆసన్నమైంది.



## పి.హెచ్.సి.

ప్రజల ఆరోగ్య అవసరాల కోసం
ప్రతి మండల కేంద్రంలో
ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని
ఏర్పాటు చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

# సజ్జల శ్రీరంగనీతులు

- రిమాండ్ అంటే సిఐడి ఆరోపణలను కోర్టు సమర్ధించినట్టు సజ్జల కలరింగ్ ఇస్తున్నాడు. కోర్టు తీర్పులో చంద్రబాబు నిర్దోషిగా, మచ్చలేని చంద్రుడిగా నిలుస్తాడు.
- నందిగామలో కృష్ణాజిల్లా కలెక్టర్‌ను జగన్‌రెడ్డి బెదిరించాడు. విశాఖ ఎయిర్ పోర్టులోను పోలీస్ అధికారులను బెదిరించింది జగన్‌రెడ్డే గాని లోకేష్ కాదు.
- కరుణానిధిని కూడా జయలలిత జైలుకు పంపి అంతిమంగా ప్రజా కోర్టులోనూ చట్టబద్ధ కోర్టులోను ఓడిపోయింది. ఏపీలోనూ అదే పునరావృతం కాక మానదు.
- ప్రతిపక్షాలను, ఉద్యోగ సంఘాల్ని, పౌరులను బెదిరించి రాష్ట్రాన్ని లూటీ చేయడానికే చంద్రబాబుపై అక్రమ కేసులు.
- ప్రజల ధన, మాన ప్రాణాలు కాపాడుకోవడానికి, పౌర హక్కులు కాపాడుకోవడానికి చంద్రబాబు అక్రమ అరెస్టు, దౌర్జన్యాలకు నిరసనగా నేడు బంద్‌లో పాల్గొన వలసిందిగా ప్రజలకు, ప్రజాస్వామ్యవాదులకు విజ్ఞప్తి

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### తల్లీ బిడ్డ చల్లగా...

ప్రధానమంత్రి మాతృత్వ
యోజన పథకానికి రాష్ట్ర వాటా
జతచేర్చి మొదటి కాన్పుకు
రూ.6,000 ఆర్థిక సాయం
అందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్

## ప్రజారోగ్యానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి?




నేడు ఏపీలోనే ఆసుపత్రులు ముందుకు రావడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో అమలవడం లేదు. ఉన్న సేవల్లో కూడా కోత విధించారు.

**నమ్మించి ప్రజలను నట్టేట ముంచిన నయవంచకుడు జగన్‌రెడ్డి**

చైతన్యరథం

### సైకో కళ్లల్లో ఆనందం కోసం ప్రైవేటు సైన్యంగా మారిన సిఐడి

# ప్రజానేతకు సంకెళ్లు

## ప్రాథమిక ఆధారాలే లేని తప్పుల తడక సిఐడి రిపోర్టుతోనే చంద్రన్నకు రిమాండ్





(చైతన్యరథం ప్రతినిధి, అమరావతి)

అధికారం కోసం సొంత బాబాయిని గొడ్డలిపోటుతో నరికిన కసాయి, లక్షకోట్ల ప్రజాధనాన్ని అడ్డంగా మేసేసి 16నెలలు చిప్పకూడుతిన్న అవినీతి అనకొండ, ప్రజలు కష్టాల్లో ఉంటే విదేశాల్లో విహార యాత్ర చేస్తూ సేదదీరుతున్న సైకో, అడ్డగోలు సంపాదనకోసం ప్రజల రక్తంతాగే నరహంతకుడు జగన్ రెడ్డి వికటాట్టహాసం చేశాడు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సిన ఎపి సిఐడి అధికారులు సైకోకళ్లల్లో ఆనందం చూడటానికి జగన్ రెడ్డి ప్రైవేటుసైన్యంగా మారిపోయారు. ఎటువంటి ప్రాథమిక ఆధారాలు లేని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగురాష్ట్రాల అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా శ్రమించిన చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారు. ఎపి సిఐడి సమర్పించిన తప్పుల తడక రిమాండ్ రిపోర్టు ఆధారంగా ప్రజానేతకు విజయవాడ ఎసిబి కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. నంద్యాలలో ఈనెల 9వతేదీ (శనివారం) తెల్లవారుజామున 5గంటలనుంచి జగన్ రెడ్డి తొత్తులుగా మారిన ఎపిసిఐడి అధికారులు... 73ఏళ్ల వయసులో ఉన్న మాజీ సిఎం చంద్రబాబునాయుడును కనీసం విశ్రాంతి ఇవ్వకుండా సుదీర్ఘ ప్రయాణం, విచారణతంతు పేరుతో 36గంటలపాటు మానసికంగా, శారీరకంగా వేధించారు. ఏదేని కేసులో నిందితుడ్ని అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టు ముందు ప్రవేశపెట్టాలన్న నిబంధనను సైతం అతిక్రమించారు. ఆదివారం ఉదయం చివరినిమిషం వరకు మంగళగిరి సమీపంలోని సిట్ కార్యాలయంలో విచారణ పేరుతో నిద్రలేకుండా చేసి, మరో నాలుగైదు నిమిషాల్లో సమయం ముగుస్తుందనగా విజయవాడలోని ఎసిబి కోర్టుకు తీసుకెళ్లి జడ్జి ముందు హాజరుపర్చారు. జడ్జి ముందు ప్రవేశపెట్టేవరకు చంద్రబాబునాయుడుకు రిమాండ్ రిపోర్టు కాపీని అందజేయలేదు. చంద్రబాబునాయుడుకు బెయిల్ రాకుండే చేసేందుకు ఒక పథకం ప్రకారం లండన్ లోని సైకో జగన్ డైరక్షన్ ను అనుక్షణం అమలుచేస్తూ ఎట్టకేలకు ప్రజానేతను జైలుకు పంపడంలో ఎపిసిఐడి ముసుగులో ఉన్న జగన్ రెడ్డి తొత్తులు విజయం సాధించారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఎసిబి కోర్టులో వాదనలపేరుతో హైడ్రామా కొనసాగింది. అనంతరం మరో నాలుగుగంటల తర్వాత ఎసిబి కోర్టు జడ్జి ఎట్టకేలకు చంద్ర బాబుకు 14రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పారు. గత 36గంటలు ప్రయాణం, విచారణ పేరుతో తీవ్ర అలసటచెందిన మాజీముఖ్యమంత్రి రిమాండ్ ను ఆరోగ్యం దృష్ట్యా హౌస్ అరెస్టుగా పరిగణించాలన్న అభ్యర్థనను సైతం జడ్జి తోసిపుచ్చారు. అనంతరం విజయవాడ నుంచి రాత్రి 9.30గంటలకు విజయవాడ ఎసిబి కోర్టునుంచి చంద్రబాబు వాహనం రాజమండ్రి బయలుదేరింది. జోరువర్షంలో రాత్రి 1.20 గంటల ప్రాంతంలో చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. సైకో కళ్లలో ఆనందం చూడటం కోసం ఎపిసిఐడి అన్నిరకాల రాజ్యాంగ అతిక్రమణలకు తెగబడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది.



### ఆయన ఉక్కుమనిషి... తాటాకు చప్పుళ్లకు భయపడరు!

**ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ**



సంబంధం లేని కేసులో ఇరికించి మా నాయకుడు చంద్ర బాబునాయుడును నిద్ర లేకుండా తిప్పి, జైలుకుపంపి సైకో ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతున్నారని శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనూరాధ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు ఉక్కుమనిషి, బాబ్లీ ప్రాజెక్టు మీద పోరాడేటప్పుడు వారం రోజులు నిద్ర లేకుండా గడిపారు. అలిపిరి దగ్గర క్లైమోర్ మైన్స్ కూడా ఆయనను ఏమీ చేయలేకపోయాయి. ఈ తాటాకు చప్పుళ్లకు ఆయన దడిసే ప్రసక్తే లేదు. తెలుగుదేశం కార్యకర్తలు, యావత్ రాష్ట్రప్రజలు ఆయనకు అండగా నిలుస్తారు. చంద్రబాబుపై జగన్ అండ్ కో ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం. 2019కి ముందు జగన్మోహన్ రెడ్డి ఆరున్నర లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఆరున్నర లక్షల కోట్లు కాస్త 500కోట్లు గా చెప్పుకుంటూ వచ్చారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తొలుత రూ.370 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. తాజాగా రూ.270 కోట్ల అవినీతి జరిగిందంటున్నారు. ప్రాథమికంగా ఆధారాలు లేని కేసులో ఇరికించి కక్షసాధింపు చర్యలకు దిగారు, దీని పర్యవసానాన్ని కొద్దినెలల్లో జగన్మోహన్ రెడ్డి రుచిచూస్తారని అనూరాధ తీవ్రంగా హెచ్చరించారు.ం

### జగన్ ప్రైవేటు సైన్యంగా మారిన ఎపిసిఐడి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



ప్రశాంతంగా ఉండే అంధ్ర ప్రదేశ్‌ను ముఖ్యమంత్రి జగన్ కక్షసాధింపు, ప్రతీకార చర్యలకు వేదికగా మార్చారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీవ్ర అగ్ర హం వ్యక్తంచేశారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో సోమవారం విజయవాడలో అన్నిరాజకీయపార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించను న్నట్లు చెప్పారు. తర్వాత చంద్రబాబును కలిసి సంఘీభావం తెలుపుతామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కంటే సీఎం జగన్ కు ప్రతీకారం తీర్చుకోవడమే ప్రాధాన్యతతో కూడిన అంశమైపోయిందని తెలిపారు. సీఐడీ తీరుపైనా రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపి సీఐడీ జగన్ ప్రైవేట్ సైన్యంగా వ్యవహరిస్తోందన్నారు. నిజంగా చంద్రబాబు పాత్ర ఉంటే రెండేళ్ల నుంచి ఆయనను ఎందుకు విచారణకు పిలవలేదని ప్రశ్నించారు. పోలీసులతో పాలన సాగిస్తూ ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు నారాయణ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామిక చర్యగా అభివర్ణించారు.

# చంద్రబాబుకు రిమాండ్‌తో ఆగిన మరో ఆరుగుండెలు

- కందుకూరులో ఆత్మహత్యచేసుకున్న చంద్రన్న అభిమాని
- ఇప్పటివరకు మొత్తం 10మంది మృతి

మంగళగిరి: రాష్ట్రం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన దార్శనిక నేత చంద్రబాబునాయుడును తప్పుడు కేసులో ఇరికించి, జైలుకు పంపడాన్ని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా మరో ఆరుగురు మృతి చెందారు.

ఇప్పటి వరకు గత రెండురోజుల్లో మొత్తం పదిమందికిపైగా కన్నుమూశారు. కందు కూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం కరే డు పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామా నికి చెందిన వాయుల సుందరరావు(28) ఈ ఉం'యం ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. కూలీ పనులకు వెళ్లే సుందరరావు, నారా చంద్రబాబు నాయుడు గారికి వీరాభిమాని. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో





చురుకుగా పాల్గొంటుండేవాడు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక రాత్రి 9 గంటల వరకు అదే విషయంపై పదేపదే మదనపడి, సొంత ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతపురం జిల్లాకు చెందిన వడ్డే అంజనేయులు (65) చంద్రబాబు అరెస్ట్ కావడాన్ని టీవీలో చూస్తూ గుండెపోటుతో మృతిచెందారు.

కోనసీమ జిల్లాకు చెందిన కాకర సుగుణమ్మ (65) చంద్రబాబు అరెస్టును తన మనవడు సెల్ ఫోన్లో చూస్తూ తీవ్రమనోవేదనకు గురై ప్రాణాలు విడిచింది. కోనసీమ జిల్లాకు చెందిన చెల్లుబోయిన నరసింహ రావు (62) చంద్రబాబు అరెస్ట్ వార్తలు చూస్తూ ఉద్వేగానికి లోనై మృతిచెందాడు. విజయనగరం జిల్లాకు చెందిన రైతు పైడితల్లి (67) చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆందోళనకు బయలుదేరి గుండెపోటుతో కన్నుమూశాడు. కృష్ణా జిల్లాకు చెందిన కొడాలి సుధాకర్ రావు (60) టీవీలో చంద్రబాబు అరెస్ట్ వార్తలు చూస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. తిరుపతి జిల్లాకు చెందిన వెంకటరమణ (46) సైతం టీవీలో చంద్రబాబు అరెస్ట్ వార్తలు చూస్తూ గుండెపోటుతో చనిపోయారు.


పుణ్యదంపతుల మీద
పాపిష్టి కళ్ళు
సెప్టెంబర్ 10 చంద్రబాబు, భువనేశ్వరి దంపతుల పెళ్లిరోజు
అందుకే సెప్టెంబర్ 9న చంద్రబాబు అక్రమ అరెస్ట్
రాత్రంతా సిఐడి ఆఫీసులో ప్లాన్ ప్రకారమే కూర్చోబెట్టారు
దంపతులకు నిద్ర లేకుండా చేశారు
పెళ్లిరోజు ఆనందం
లేకుండా చేయడమే
సైకో జగన్ లక్ష్యం

## చంద్రబాబు అక్రమ ఆరెస్ట్‌తో...

# భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు


పెనుకొండ నియోజకవర్గంలో


సర్వేపల్లి నియోజకవర్గంలో


సత్యవేడు మండలంలో


కుప్పం నియోజకవర్గంలో


నందిగామ పట్టణం కాకానిలో


ఆలూరులో కోట్ల సుజాతమ్మ


నెల్లూరు రూరల్ బుజబుజనెల్లూరులో


వెంకటగిరిలో పోలీసులు అత్యుత్సాహం


విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో


ఉండ్రాజవరం మండలంలో


నెల్లూరు రూరల్ వేదాయపాలెంలో


నర్సాపురంలో


నందికొట్కూరు పట్టణంలో



పత్తికొండ నియోజవర్గంలో


పాణ్యం నియోజకవర్గం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో

## చంద్రబాబుపై కక్షపూరిత చర్యతో...

# రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు


నంద్యాల నియోజకవర్గంలో


నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం అనికేపల్లిలో


తిరువూరు నియోజకవర్గంలో


విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో


మాజీ మంత్రి భూమా అఖిలప్రియ


ఒంగోలు నియోజకవర్గంలో


కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో


వెలుగోడు మండలంలో


కర్నూలు సిటీలో


కొరిశపాడు మండలం మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ఎదుట


బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ ఎదుట


శృంగవరపుకోటలో



బనగానపల్లె పట్టణంలో


సంతనూతలపాడు నియోజకవర్గంలో


పర్చూరులో

## చంద్రన్న అక్రమ అరెస్ట్‌పై..

# విరుచుకుపడ్డ పసుపు సైనికులు



గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంలో



గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గంలో



మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



గుంతకల్లు నియోజకవర్గంలో



చంద్రగిరి నియోజకవర్గంలో



అవనిగడ్డ నియోజకవర్గంలో



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో



కమలాపురంలో



గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలంలో



కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



బాపట్ల రూరల్ నందిరాజు తోటలో



పీలేరు నియోజకవర్గంలో



ముమ్మిడివరం నియోజకవర్గంలో



కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో



పెడన నియోజవర్గంలో

## ప్రజానేత అక్రమ అరెస్ట్‌తో...

# రాష్ట్రవ్యాప్తంగా పెల్లుబికిన నిరసనలు


తిరుపతిలో


అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో


విజయవాడ సెంట్రల్‌లో


బనగానపల్లిలో


రాప్తాడులో


ప్రత్తిపాడులో


కాకినాడ రూరల్‌లో


కడపలో


కాకినాడ సిటీ నియోజకవంలో


మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో


తుని నియోజకవర్గంలో


నగిరి నియోజకవర్గ, పుత్తూరులో


గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో


బనగానపల్లె నియోజకవర్గంలో


రంపచోడవరం నియోజకవర్గంలో


“పాలకుడు అవినీతి పరుడైతే..
నీతిమంతులు జైలు పాలవుతారు”
బీ.ఆర్. అంబేద్కర్


సత్యం వధ ధర్మం చెర
#peoplewithnaidu